batukammanews.com
TEL/2019/78873
బతుకమ్మ
తాజా వార్తల సద్దిమూట
27 సెప్టెంబర్ 2026
ఆదివారం

### లంచం తీసుకుంటూ

## ఏసీబీకి చిక్కిన సీడీపీవో



అంగన్ వాడి టీచర్ల వద్ద రూ.63 వేల లంచం తీసుకుంటూ మెట్‌పల్లి ఐసీడీఎస్ సీడీపీవో పద్మ ఏసీబీకి చిక్కారు.

– మెట్ పల్లి, బతుకమ్మ

2 లో

# పక్కా ప్లానింగ్

### పర్మిషన్ రిజిస్ట్రేషన్‌కు చైన్‌మెన్

### వసూళ్లకు ప్రైవేట్ బిల్డర్

### టౌన్ ప్లానింగ్‌లో ఏసీబి దాడుల తర్వాత

### ఆగని వసూళ్ళు

2 లో




**నిజామాబాద్ నగర పాలక సంస్థలో అధికారులు లేక టౌన్ ప్లానింగ్ డిపార్ట్ మెంట్ అలసత్వానికి, అక్రమార్కులకు అడ్డాగా మారింది. గత కొంత కాలంగా ప్రధాన అధికారుల పోస్టులు ఖాళీలుగా ఉండడంతో అక్రమాలకు అడ్డుఅదుపు లేకుండా సాగుతున్నాయి. నిజా మాబాద్ నగరానికి పట్టిన దౌర్భాగ్యమో లేక దురదృష్టమో మాస్టర్ ప్లాన్ లేకపో వడంతో టౌన్ ప్లానింగ్ అక్రమాలకు వేదికగా మారింది. నుడా పరిధిలో ఉన్నప్పటికీ జరుగుతున్న అక్రమాలపై స్పందించే అధికారులు కరువయ్యారు. దానితో టౌన్ ప్లానింగ్ లో ఆడిందే ఆటగా పాడిందే పాటగా మారింది. ఈ యేడాది బల్దియాలో ప్రధానంగా రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ లక్ష్యంగా ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించిన వారికి ఎలాంటి డాటా చిక్కలేదు.**

**– నిజామాబాద్ , బతుకమ్మ**

అందుకు కొందరు ముదుర్ల ప్రణాళికనే కారణమని టాక్ వినబడుతుంది. భవన నిర్మాణానికి పర్మిషన్ కావాలన్నా, వెంచర్ ఏర్పాటు కోసమైనా, ఎల్‌ఆర్‌ఎస్ కట్టాలన్నా, బీఆర్‌ఎస్ స్కీం కోసమైనా టౌన్ ప్లానింగ్ అధికారుల అనుమతి తప్పనిసరి. అధికారులు ఓకే చేస్తేనే నగర పాలక సంస్థ పరిధిలో నిర్మాణాలకు అనుమతి. నగర పాలక సంస్థకు చెందిన అధికారులే నుడా కు కూడా ఇంచార్జిగా వ్యవహరిస్తుండడంతో రెండు చేతుల సంపాదన అనే చర్చ జరుగుతుంది. టౌన్ ప్లానింగ్ లో చేతికి మట్టి అంటకుండా డబ్బులు వసూళ్ళు ఒక చైన్ మెన్ ద్వారా ఓటిఆర్ (వన్ టైం రిజిస్ట్రేషన్) ప్రక్రియ చేపట్టినట్లు తెలిసింది. రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేసేది చైన్ మెనే కావడంతో తద్వారా జరిగే లావాదేవీలకు ప్రైవేట్ బిల్డర్ ను వసూళ్ళ కోసం నియమించినట్లు తెలిసింది. నిజామాబాద్ నగరానికి కూతవేటు దూరంలో ఉన్న ఒక మండలంలో ఏర్పాటైన వెంచర్ వ్యవహారం టౌన్ ప్లానింగ్ అధికారుల అక్రమాలకు పరాకాష్ట అని చెబుతున్నారు.

### దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు

## భారత రత్న ఇవ్వాలి

### మన్మోహన్ సింగ్ విగ్రహ ఆవిష్కరణ వేడుకల్లో

### సీఎం రేవంత్ రెడ్డి



భారతదేశ గొప్ప రాజనీతిజ్ఞుడు, ప్రముఖ ఆర్థికవేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ గ భారతరత్న పురస్కారం అందించి గౌరవించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

– హైదరాబాద్, బతుకమ్మ

2 లో

## ప్రతి గ్రామ పంచాయతీకి సొంత భవనం

రూ.1000 కోట్లతో 5118 గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

7 లో




### ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో

## పోటీ చేస్తాం

### తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

2 లో

ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ పోటీ చేస్తామని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. శనివారం హైదరాబాద్ లోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు.

– హైదరాబాద్, బతుకమ్మ

### యువ ప్రతిభకు ప్రోత్సాహం....

## అరుదైన విజయం

**6,027 మీటర్ల ఎత్తైన మౌంట్ తరంగ్ -2 శిఖరాన్ని అధిరోహించిన విస్లావత్ బన్నీ**



2 లో

యువతలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే అద్భుత విజయాలు సాధించవచ్చని యువ పర్వతారోహకుడు,కామారెడ్డి లోని తెలంగాణ గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాల విద్యార్థి విస్లావత్ బన్నీ నిరూపించారు.

– కామారెడ్డి, బతుకమ్మ

### 30 లోపు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ

## కేటాయింపులు పూర్తి చేయాలి

కలెక్టర్ భవేష్ మిశ్రా



రెండు పడక గదుల ఇళ్ళ కేటాయింపు లను ఈ నెల 30వ తేదీలోపు పూర్తి చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులకు స్పష్టమైన గడువు విధించారు.

– నిజామాబాద్ సిటీ, బతుకమ్మ

2 లో

# ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో పోటీ చేస్తాం



మరో పార్టీ నుంచి గెలిచిన వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ ఎంపీగా సీటు ఇచ్చి పోటీ చేయించడం ప్రజాస్వామ్య విలువలకే విరుద్ధమన్నారు. అలాంటి పార్టీకి మద్దతిస్తే రాజ్యాంగం, చట్టాలు ఏమీ వద్దని మనమే చెప్పినట్లవుతుందని ప్రజలకు సూచించారు.

**అఫిడవిట్‌లో కన్నా రూపాయి ఎక్కువ ఉన్న తిరిగి ఇచ్చేస్తా**

తాను ఎన్నికల అఫిడవిట్ లో పేర్కొన్న ఉన్న దాని కన్నా ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నట్టు ఎవరు నిరూపించినా ఆ మొత్తం తిరిగి ఇచ్చేస్తానని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తన ఫామ్ హౌస్ లీగల్ గా కట్టుకున్నదని అందులో కబ్జా ల్యాండ్ గానీ, ఎఫ్టీఎల్ జోన్ గానీ, అసైన్డ్ ల్యాండ్ గానీ లేదన్నారు. ప్రతి పైసా తాను చట్టానికి లోబడి సంపాదించుకున్నదేనని.. భవిష్యత్ లో కూడా అలాగే ఉంటానని స్పష్టం చేశారు. కేసీఆర్, కేటీఆర్ ఫామ్ హౌస్ లకు సంబంధించి వేసిన సిట్ ఉత్తదేనన్నారు. ఫోన్ ట్యాపింగ్ సహా అనేక రంగాల్లో వేసిన సెట్ లతో ఏం ఒరిగిందని ప్రశ్నించారు. డైవర్షన్ స్కీమ్ లో భాగంగానే ముఖ్యమంత్రి ఇలాంటి సిట్ లు వేస్తారని.. చర్యలు మాత్రం ఉండవని చెప్పారు. ఇంటర్నల్ గా ఒప్పందాలు జరిగే వరకు ఇలాంటి టైమ్ పాస్ సిట్ లు కొనసాగుతూనే ఉంటాయన్నారు.

**రేవంత్ రెడ్డిది చేతకాని అసమర్థ ప్రభుత్వం**

రేవంత్ రెడ్డిది చేతకాని అసమర్థ ప్రభుత్వమని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. ఈ చేతకాని ప్రభుత్వం కారణంగా రాష్ట్రంలో ఏటా 4 వేల మంది చిన్నారులు చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత ఆధునిక కాలంలో ఏటా వేలాది పసికందులు చనిపోతుంటే ఈ ప్రభుత్వానికి సిగ్గు అనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఆదిలాబాద్ లోని రిమ్స్ హాస్పిటల్ లో పసికందుల మరణాల తర్వాత ప్రభుత్వ హాస్పిటళ్లలో 2020-21 లో 6 వేలు, 2022-23 లో 4,933, 2024-25 లో 3,853 మంది పసిపిల్లలు చనిపోయాని తెలిపారు. ఏ జిల్లాలో చూసిన సరే ఏటా 2 వందల వరకు పసిపిల్లలు మరణించారని తెలిపారు. హైదరాబాద్ ను ప్రపంచ శ్రేణి నగరంగా తీర్చిదిద్దుతామని చెబుతున్న పాలకులు నగరంలో 1,046 మంది చిన్నారులు చనిపోతే కనీసం మానవత్వం చూపించడం లేదు. ప్రభుత్వానికి పరిపాలన చేతకాకపోతే బాధ్యతల నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు.

**అధ్వానంగా హాస్పిటళ్లు.. కలెక్టర్లు ఏం చేస్తున్నారు?**

రాష్ట్రంలో హాస్పిటల్స్ అత్యంత అధ్వాన్నంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్లు ఎందుకు ప్రభుత్వ హాస్పిటల్స్, హాస్టల్స్ విజిట్ చేయడం లేదని ప్రశ్నించారు. ప్రజల బాగోగులు చూసుకోవటం కన్నా కలెక్టర్లకు వేరే పనేముందని నిలదీశారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ హాస్పిటళ్లను విజిట్ చేస్తే పరిస్థితులు అవే మారుతాయన్నారు. హెల్త్ మినిస్టర్ కూడా బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేన్నరేళ్ల తర్వాత పెద్ద ప్రమాదం జరిగితే తప్ప హెల్త్ మినిస్టర్ ఆదిలాబాద్ రిమ్స్ ను విజిట్ చేయలేదన్నారు. ఆదిలాబాద్ కు వచ్చి జిల్లాలో వైద్య పరిస్థితుల గురించి కాకుండా హెలీక్యాప్టర్ ఫ్యూయల్ అయిపోయిందని ఆయన గొడవ పడి వెళ్లిపోయారే తప్ప ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ కు ఆదేశాలు ఇవ్వలేదన్నారు.

# పక్కా ప్లానింగ్

నుడాకు కూడా టౌన్ ప్లానింగ్ అధికారులే ఇంచార్జిలు కావడంతో ఎకరంలోపు వెంచర్ కు మాత్రమే ఎల్ఆర్ఎస్ ద్వారా పర్మిషన్ ఇచ్చే అవకాశం ఉంది. కానీ కొందరు అధికారులు వెంచర్ నిర్వాహకులతో కుమ్ముక్కై ఏడు నుంచి పది ఎకరాల భూమిలో ఏర్పాటు చేస్తున్న వెంచర్ కు అనుమతి ఇచ్చిన వ్యవహారం వెలుగులోకి వచ్చింది. సాధారణంగా ఎకరంలోపు భూమికి మాత్రమే సబ్ డివిజన్ (రోడ్లు, పార్కు, ప్రజా ఉపయోగ స్థలాలు) చేయాల్సి ఉంటుంది. కానీ కొందరు అధికారులు పెద్ద ఎత్తున అమ్యామ్యాలు పుచ్చుకుని ఎల్ఆర్ఎస్ ద్వారానే వెంచర్ కు పచ్చజండా ఊపినట్లు తెలిసింది. ఈ వ్యవహారంలో బాధ్యులైన అధికారులకు సమాచారం అందిన తర్వాత ఏసీబీ దాడులు చేసినా వివరాలేవి వారికి చిక్కలేదని సమాచారం. కానీ సదరు అధికారులు బదిలీపై వెళ్లగా ఇక్కడికి అదే హోదాలో వచ్చిన అధికారి సెలవులో వెళ్లి కనిపించకుండాపోయారు. అదే వెంచర్ లో ప్రస్తుతం పది ఇళ్ళకు పర్మిషన్లు ఇచ్చిన వ్యవహారం బల్దియాలో హాట్ హాట్ గా నడుస్తోంది. నిజామాబాద్ నార్త్ మండలంలోని రెండు వందల ఎకరాల్లో విస్తరించిన ఓ వెంచర్ లో అనుమతుల వ్యవహారం బట్టబయలైంది. ఈ వ్యవహారంలో 18 ఇళ్ళకు ఇచ్చిన పర్మిషన్ గుట్టును సొంత శాఖ సిబ్బందే రట్టు చేసినట్లు సమాచారం. నిజామాబాద్ నగరంలోని ఒక ప్రైవేట్ బిల్డర్ ఈ వ్యవహారంలో పెద్ద ఎత్తున ప్లానింగ్ అధికారుల పేరు చెప్పి డబ్బులు వసూల్ చేసినట్లు తెలిసింది. చైన్ మెన్ ద్వారా జరిగే రిజిస్ట్రేషన్ వ్యవహారం కావడంతో వారి అంతా కనుసన్నుల్లోనే అటు పర్మిషన్లు, ఇటు పైసలు వసూల్ అన్న సంగతిని సిబ్బందే బహిర్గతం చేశారని టాక్ ఉంది. టౌన్ ప్లానింగ్ లో కీలక స్థాయి అధికారులు లేకపోవడంతో సార్ పేరు చెప్పి వసూల్ చేసే కార్యక్రమం జరుగుతుందని వినికిడి. సార్ వెళ్లమంటేనే ఫీల్డ్ కు వెళు న్నామని మాకేం సంబంధం లేదని కలరింగ్ ఇస్తూనే పక్కాగా ఫైల్ కు కొంత మొత్తంను నిర్దేశించి వసూళ్ళు అయితేనే ఫైల్ మూమెంట్ అనే టాక్ ఉంది. నిజామాబాద్ నగరంలో టౌన్ ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న అవినీతిపై ఏసీబీకి కూడా సమాచారం ఉన్నప్పటికీ సాక్ష్యాల కోసం ఎదురు చూస్తున్నట్లు చర్చ జరుగుతుంది.

# 30 లోపు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపులు పూర్తి చేయాలి

నిజామాబాద్ నగరం సహా ఆర్మూర్, బోధన్, రుద్రూర్, మోర్తాడ్, బాల్కొండలలో అర్హులైన లబ్దిబారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపుల ప్రక్రియ పూర్తి కావాలన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం సంబంధిత అధికారులతో కలెక్టర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ పంపిణీ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే నిర్మాణాలు పూర్తయిన చోట లబ్దిదారు లకు కేటాయింపులు జరుపుతున్నామని, ఇదే తరహాలో మిగతా చోట్ల కూడా ఈ నెలాఖరు లోగా కేటాయింపులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన లబ్దిదారుల జాబితాను సమగ్ర పరిశీలన జరపాలని, ఆ జాబితా ఆధారంగా డ్రా పద్ధతిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను కేటాయించాలన్నారు. జాబితాలో అనర్హులు ఉంటే వారి పేర్లను తొలగిస్తూ, అనర్హతకు గల కారణాలను స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకా లను తు.చ తప్పకుండా పాటించాలని, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగులు తదితర కేటగిరీల వారీగా నిర్దేశించిన రిజర్వేషన్ల మేరకు రెండు పడక గదుల ఇళ్ళ కేటాయింపులు జరిగేలా చూడాలన్నారు. ఎలాంటి తప్పిదాలు, అనుమానాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపులు జరపాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ నెలాఖరు లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, హౌసింగ్ ఇంచార్జి పీ.డీ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, హౌసింగ్ ఏ.ఈ నివర్తి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సీడీపీవో

శనివారం జగిత్యాల జిల్లా మెట్ పల్లి సీడీపీవో కార్యాలయంలో అంగన్ వాడి టీచర్ల వద్ద రూ.63 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ ఇంచార్జి డీఎస్పీ మధు ఆధ్వర్యంలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఇటీవల మెట్ పల్లి మండలంలో సీడీపీవో పద్మ అంగన్ వాడిలను తనిఖీ చేశారు. సంబంధిత తనిఖీ రిపోర్టును అనుకూలంగా రాసేందుకు లంచం డిమాండ్ చేశారు. బాధితులు ఏసీబీని ఆశ్రయించడంతో సీడీపీవో పట్టుబడ్డారు. సీడీపీవోను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

# దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలి



సరళీకృత ఆర్థిక విధానాలతో పాటు, స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చి తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన డాక్టర్ మన్మోహన్ సింగ్ గారికి భారతరత్న పురస్కారంతో పాటు దేశ రాజధాని ఢిల్లీ నగరంలో వారి జ్ఞాపకార్థం సముచితమైన విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని విప్రో సర్కిల్‌లో హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో నిర్మించిన మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ స్మారక పార్క్‌ను, ఆయన విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ , సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి , ఆర్థిక మాజీ సలహాదారు మోహన్ గురుస్వామి , ఎంపీలు వేం నరేందర్ రెడ్డి , అనిల్ కుమార్ యాదవ్ , ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి , ఎమ్మెల్యే అరికపూడి గాంధీ , నవీన్ యాదవ్ తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దేశానికి డాక్టర్ మన్మోహన్ సింగ్ అందించిన విశేషమైన సేవలను గుర్తుచేశారు. విద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఆహార భద్రత హక్కు చట్టం, ఆదివాసీ హక్కుల కోసం చట్టం, భూ సేకరణ - పునరావాస చట్టం వంటి డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి కాలంలో తెచ్చిన విప్లవాత్మకమైన చట్టాల గురించి ముఖ్యమంత్రి ప్రస్తావించారు. దేశం ఆర్థికంగా పూర్తిగా చితికిపోయిన పరిస్థితుల్లో ఆర్థిక సరళీకృత విధానాలు అమలు చేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్ గజీవితం, త్యాగనిరతి, జేన్-జీ, అల్ఫా, బీటా తరాలకు దేశభక్తి స్ఫూర్తిని ఇవ్వాలన్న ఉద్దేశంతో వారి విగ్రహాన్ని ఆవిష్కరించాం. దేశం గర్వించదగిన జాతిరత్నాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకునే విధంగా ఒక సందేశం ఇవ్వాలన్న సంకల్పంతో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆర్థిక సలహాదారుగా, రిజర్వ్ బ్యాంకు గవర్నర్‌గా, ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా ఎన్నో బాధ్యతలు నిర్వహించిన డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశంలో విదేశీ మారక నిల్వలు పూర్తిగా హరించుకుపోయి, ఆర్థికంగా పూర్తిగా చితికిపోయిన ముఖచిత్రం నుంచి ఆనాటి ప్రధానమంత్రి పీవీ నరసింహారావు నాయకత్వంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ తన అనుభవాలను రంగరించి ఆర్థిక సరళీకృత విధానాలను ప్రవేశపెట్టారు. పీవీ నరసింహారావు గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ గారు ప్రవేశపెట్టిన లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్... విధానాలను గొప్ప ఫలితాలనిచ్చాయి. హైదరాబాద్ నగరంలోని మైక్రోసాఫ్ట్, గూగుల్, ఐఎస్‌బీ, అమెరికన్ కాన్సులేట్ వంటి దిగ్గజ సంస్థలు, దాదాపు 40 శాతానికి పైగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలాన్ని చేకూర్చుతున్న సంస్థలున్న ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి విగ్రహాన్ని, పార్క్‌ను ఏర్పాటు చేయడం సముచితమని భావించాం. తెలంగాణ చరిత్రను రెండు భాగాలుగా చూడొచ్చు. నిజాం పాలన నుంచి హైదరాబాద్ రాష్ట్రానికి విముక్తి కలిగించడం. సమైక్య రాష్ట్రం నుంచి ప్రత్యేక తెలంగాణను ఏర్పాటు చేయడం. ఆనాటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభ్ భాయి పటేల్ నేతృత్వంలో పోలీస్ యాక్షన్ ద్వారా ప్రజలకు స్వేచ్ఛను, స్వాతంత్ర్యాన్ని అందించారు. ఈ విషయంలో ఎప్పుడు చర్చించినా నెహ్రూ, పటేల్ గలను ప్రజలు స్మరించుకుంటారు. ఆ తర్వాత దశలో తెలంగాణ ప్రజలు శాశ్వతంగా కృతజ్ఞతలు తెలిపే ఘట్టం. శ్రీమతి సోనియాగాంధీ, డాక్టర్ మన్మోహన్ సింగ్ నేతృత్వంలో 60 ఏళ్ల సుదీర్ఘ పోరాటం, ఎంతో మంది త్యాగాల ఫలితంగా తెలంగాణ స్వప్నాన్ని శాశ్వతం చేసుకున్నాం. తెలంగాణ ఏర్పాటు చేస్తూ బిల్లుపై డాక్టర్ మన్మోహన్ సింగ్ పెట్టిన సంతకాన్ని ఈ పార్క్‌లో నిక్షిప్తం చేశాం. ఇక్కడికి వచ్చే ప్రతి ఒక్కరికీ ఆయన స్వదస్తూరి సంతకం కనిపించేలా ముద్రించడం జరిగింది. ఆ గొప్పమేధావి మన్మోహన్ సింగ్ గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం వ్యక్తిగతంగా తనకు గౌరవం తెచ్చేదిగా భావిస్తున్నా.మన్నారు.

ఈ ప్రతిష్టాత్మకమైన కార్యక్రమానికి డాక్టర్ మన్మోహన్ సింగ్ తో వ్యక్తిగత పరిచయాలు, వారి ఆలోచనల పట్ల సంపూర్ణ అవగాహన ఆర్థికవేత్త మోహన్ గురుస్వామి ని ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆహ్వానించి మాట్లాడించాం. దేశ శ్రేయస్సు కోసం ఎన్నో చట్టాలను అమలు చేసిన మౌనముని. గొప్ప రాజనీతిజ్ఞుడు, భారతదేశ ముద్దుబిడ్డ. వారికి భారతరత్న పురస్కారం ఇవ్వడానికి ప్రభుత్వానికి ఎందుకు అభ్యంతరం? దేశం గర్వించదగిన జాతిరత్నాన్ని రాజకీయపరమైన అంశాల నేపథ్యంలో గుర్తించకపోవడం విషాదకరం. కొన్ని సందర్భాలు, అంశాల్లో రాజకీయాల గురించిన ఆలోచన చేయడం ఎంతమాత్రం తగదు. భారతదేశాన్ని ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి చట్టాలు, శాసనలు, రాజ్యాంగ సవరణలు చేసిన గొప్ప వ్యక్తికి, వారి స్మారకం ఢిల్లీలో ఉండాలి. తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన డాక్టర్ మన్మోహన్ సింగ్ కి భారతరత్న పురస్కారం అందించాలి. ఈ అంశాలపై తెలంగాణ ఎంపీలు పార్లమెంట్‌లో లేవనెత్తాలి అని ముఖ్యమంత్రి కోరారు.

# ఢిల్లీలో తీవ్ర ఉద్రిక్తత

## జంతర్ మంతర్ వద్ద నిరసనలు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు డిమాండ్




వెబ్ డెస్క్, బతుకమ్మ:దేశ రాజధాని ఢిల్లీలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ముఖ్య ఎన్నికల కమిషనర్ (సిఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఢిల్లీలోని జంతర్ మంతర్ వేదికగా దేశంలోని పలు ప్రాంతాలలో విద్యార్థులు, యువకులు, సివిల్ సొసైటీ గ్రూపులు పెద్దఎత్తున ఆందోళనలకు దిగాయి. ఈ ఆందోళనలు రాజకీయ అధికారం కోసం కాదని, దేశంలో ప్రజాస్వామ్యాన్ని, ప్రతి పౌరుడి ఓటు హక్కు విలువను కాపాడుకోవడానికి జరుగుతున్న పోరాటమని నిరసనకారులు తేల్చిచెప్పారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేలాది మంది ప్రజలు ఏకమై నిరసనల్లో పాల్గొన్నారు. మహిళా నిరసనకారులపై జంతర్ మంతర్‌లోకి ప్రవేశించకుండా పోలీసులు కఠినమైన ఆంక్షలు విధించారు. నిరసన తెలుపుతున్న మహిళా విద్యార్థినులను రోడ్లపై పోలీసులు బలవంతంగా ఈడ్చుకెళ్లడంతో అశోకా రోడ్డు వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నిరసనకారుల నిరసన స్థలానికి వెళ్లే మార్గాలను బారికేడ్లతో దిగ్బంధించిన పోలీసులు, ఆందోళనకారులను అడ్డుకుని పెద్దఎత్తున అదుపులోకి తీసుకున్నారు.

# యువ ప్రతిభకు ప్రోత్సాహం... అరుదైన విజయం

బీబీపేట మండలం జనగామ గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యా ప్రదాత, సమాజ సేవకులు అయినటువంటి తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి ప్రోత్సాహం, సహకారంతో ట్రాన్సెండ్ అడ్వెంచర్స్ బృందంలో భాగంగా హిమాచల్ ప్రదేశ్‌లోని మియార్ లోయలో 6,027 మీటర్ల ఎత్తైన మౌంట్ తరంగ్-2 శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించి అరుదైన ఘనత సాధించారు. ఇప్పటికే పలు పర్వత శిఖరాలను అధిరోహించిన విస్లావత్ బన్నీ,ఈ ప్రతిష్టాత్మక యాత్రలోనూ తన సాహస ప్రతిభను చాటుకున్నారు. క్లిష్టమైన పర్వతారోహణను విజయవంతంగా పూర్తి చేసి యువతలో స్ఫూర్తిని నింపారు. యువతలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి,వారి లక్ష్యాలను సాధించే క్రమంలో అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందించాలనే ఉద్దేశంతో సుభాష్ రెడ్డి ఈ యాత్రకు అండగా నిలిచారు. ఆయన అందించిన ప్రోత్సాహం, సహకారానికి విస్లావత్ బన్నీ సాధించిన ఈ విజయం చక్కటి నిదర్శనంగా నిలిచింది. మౌంట్ తరంగ్-2 శిఖరాన్ని అధిరోహించి ఘనత సాధించిన విస్లావత్ బన్నీకి??ట్రాన్సెండ్ అడ్వెంచర్స్ బృందానికి పలువురు అభినందనలు తెలిపారు. యువ ప్రతిభను ప్రోత్సహిస్తూ వారికి అండగా నిలుస్తున్న తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డికి అభిమానులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్ఎస్ పీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మకు ఘన నివాళి

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : రీవల్యూషనరీ సోషలిస్టు పార్టీ , ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, రైతాంగ ఉద్యమ వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్‌లో ఉన్న ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆమె సేవలను స్మరించుకుంటూ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ పీ జిల్లా కార్యదర్శి కటారి రాములు మాట్లాడుతూ నిజాం పాలనలోని భూస్వామ్య, ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా పేదలు, రైతులు, కూలీల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన అసామాన్య మహిళ చాకలి ఐలమ్మ అని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నిర్మూలన కోసం, దొరల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం తెలంగాణ ప్రజా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం ఐలమ్మ చేసిన త్యాగాలు నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ఆమె ఆశయాలను కొనసాగించడం అంటే ప్రజల సమస్యలపై నిరంతర పోరాటాలు చేయడమేనని, విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, కార్మికులు, విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, విద్యా--వైద్య రంగాల నిర్లక్ష్యం, రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. చాకలి ఐలమ్మ



చూపిన పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్ల నరేష్, ఎఐపీఎస్ యూ నాయకులు గోపాల్ సింగ్ ఠాగూర్, సూర్యపాల్, రంజిత్, రాజేందర్, కృష్ణ తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళ్ళు

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : సాయుధ పోరాట యోధురాలు, బీసీల నిప్పు కణిక, ధీశాలి, తెలంగాణ ధీర వనిత, కేవలం మహిళా లోకానికే కాకుండా యావత్ తెలంగాణకు స్ఫూర్తినిచ్చిన చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినాయక నగర్ లోని హనుమాన్ జంక్షన్ వద్ద మహనీయుల పార్కులో గల చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ మాట్లాడుతూ బీసీలు తిరగబడితే దే-న్నైనా సాధించవచ్చని ఐలమ్మ చరిత్రే నిదర్శనమని, దున్నేవాడిదే భూమి అనే నినాదంకు జన్మనిచ్చిన తల్లి ఐలమ్మ అని, ఇప్పటికైనా బీసీలు మేలుకొని తమను తాము పరిపాలించుకోవాలని బిసి సంక్షేమ సంఘం



పిలుపునిచ్చిందన్నారు. ఆ రోజు దేశ్ముఖ్ లను, రజాకార్లకు పరిగెత్తించిన ఐలమ్మ తెగింపును వారసత్వంగా బీసీలు ఎంచుకుని ముందుకు సాగాలని బీసీ అన్నారు. ఒక్క వీరనారి కొన్ని వేల ఎకరాల భూమిని ప్రజలకు చెందే విధంగా చూడడం ఒక గొప్ప విషయం, తన నాలుగెకరాల భూమిని కాపాడుకోవడమే కాకుండా వేల మందికి భూమిని చెందే విధంగా చూసిన నాయకురాలు గొప్ప ధీశాలి చాకలి ఐలమ్మ అన్నారు. ఆమె చివరి శ్వాస వరకు కూడా బడుగు బలహీన వర్గాల కొరకు శ్రమించిందని, ఆమె బాటలో పయనించి బీసీలు తమ హక్కులను సాధించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో నరాల సుధాకర్, ఆకుల ప్రసాద్, ధర్మనం దేవేందర్, కొయ్యాడ శంకర్, కరిపె రవిందర్, అపర్ణ, కొట్టూర్ చంద్రకాంత్, సాయి బసవ, బాలయ్య, శ్రీనివాస్, గంగాధర్, సురేందర్, అనిల్ సత్యనారాయణ, అంకంరావు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

కమ్మర్‌పల్లి, బతుకమ్మ :కమ్మర్‌పల్లి మండలం నర్సాపూర్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోనగిరి భాస్కర్ మాట్లాడుతూ స్మార్ట్ కార్డుల ద్వారా పేదలకు ఆహార భద్రతతో పాటు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందనున్నాయన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంజీవ్ యాదవ్, జైడి శ్రీనివాస్, సర్పంచ్ సంధ్య రాజశేఖర్, ఉపసర్పంచ్ కట్ట రాజు,రాకేష్, శేఖర్ స్థానిక ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జన ఊరేగింపులో తల్వార్‌తో హల్చల్ చేసిన నలుగురు యువకులు అరెస్ట్

## రిమాండ్‌కు తరలింపు

కొత్తగూడెం, బతుకమ్మ : కొత్తగూడెం టూ టౌన్ పరిధిలో గరీబ్‌పేటలో నిమజ్జన ఊరేగింపులో మారణాయుధంతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారు. సోషల్ మీడియాలో వీడియో వైరల్ కావడంతో వెంటనే స్పందించి పోలీసులు నిందితులను చిత్తరి లింగాప్రసాద్, పల్లె సతీష్, గోగుల నవీన్,భూక్య గణేష్ లను అరెస్టు చేశారు. పండుగల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదన్నారు. పోలీసులు ప్రజలకు ఇబ్బంది కలిగించే మారణాయుధాల ప్రదర్శనలు, అసాధారణ చర్యలపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని కొత్తగూడెం డీఎస్పీ వార్నింగ్ ఇచ్చారు.



# శ్రీలక్ష్మి వెంకటేశ్వర ఆలయంలో కాంగ్రెస్ నాయకుల ప్రత్యేక పూజలు

భీమ్ గల్, బతుకమ్మ :మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి, మాజీ స్టేట్ కార్పొరేషన్ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈరవత్రి అనిల్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని చొక్కయ్య గుట్ట శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుట్టపై అన్నదానం కార్యక్రమం నిర్వహించి అన్నదానం చేశారు. ప్రజల సేవలో తరించిందుకు ఈరవత్రి అనిల్ కు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో నిండిన జీవితం, మంచి అవకాశాలు కలగజేయలని వారు భగవంతున్ని కోరుకొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నె సురేందర్,బొదిరె స్వామి, జె జె నర్సయ్య, పర్స అనంత రావు, నాగేంద్ర బాబు, సుంకరి సురేష్, అనిల్ గౌడ్, పర్స రత్నం, బొమ్మెన అజయ్ తదితరులు పాల్గొన్నారు.





# ఒక భర్త . . . ఇద్దరు భార్యలు

## బెంగళూరు జనాభా పెరుగుదలకు కారణం

## కర్ణాటక సీఎం డీకే శివకుమార్ వివదాస్పద వాఖ్యలు



వెబ్ డెస్క్, బతుకమ్మ : కర్ణాటకలో కొందరు ఎమ్మెల్యేల ఇద్దరు భార్యల రహస్యం పై ఇప్పుడు విస్తృతంగా చర్చ జరుగుతుంది. దీనికి కారణం ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సాక్షాత్ అసెంబ్లీ వేదికగా చేసిన వ్యాఖ్యలు. కర్ణాటకలో కరువు, వర్షాభావం పట్టణీకరణ, తదితర విషయాలపై ఆయన అసెంబ్లీలో సుదీర్ఘ ఉపన్యాసం ఇస్తూ బెంగళూరు జనాభా ఇటీవల దాదాపు 15 శాతం గణనీయంగా పెరిగిపోయిందని అన్నారు. దీనికి కారణం కొంతమంది ఎమ్మెల్యేల రెండు కాపురాలు, ఇద్దరు భార్యల సంసారం కూడా అని చెప్పారు. బెంగుళూరుకి కాపురం మార్చిన కొంతమంది ఎమ్మెల్యేలు , న్యాయవాదులు, ఇతర ప్రముఖులు కూడా ఇద్దరు భార్యల భర్తలుగా తయారయ్యారని, సొంత ఊళ్ళలో ఒరిజినల్ కాపురం బెంగళూరులో రెండో కాపురం.ఇలా కూడా బెంగళూరు జనాభా విపరీతంగా పెరిగిపోయిందని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై ఇప్పుడు మీడియాలో విస్తృతంగా చర్చ జరుగుతోంది. ప్రతిపక్షాలు ఈ వ్యాఖ్యలు ఖండించాయి. కరువు మీద, పట్టణీకరణ మీద, వసతుల మీద మాట్లాడకుండా ఇద్దరు భార్యలు సంసారాలు గురించి మాట్లాడటం ఏమాత్రం సమంజసమో ముఖ్యమంత్రి ఆలోచించుకోవాలని నిలదీశారు.

# వీడీసీలను రద్దు చేయాలి

## సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ డిమాండ్



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : గ్రామాలలో గ్రామాభివృద్ధి కమిటీలను రద్దు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయానికి విచ్చేసిన తాళ్ల రాంపూర్ బాధితులతో ఆయన మాట్లాడారు. బాల్కొండ నియోజకవర్గంలో విడిసి (గ్రామాభివృద్ధి కమిటీ)ల ఆగడాలు మితిమీరుతున్నాయని గతంలో తాళ్ల రాంపూర్ లో వీడీసీ సభ్యులు చేసిన తప్పులకు ఇప్పుడు పోలీస్ శాఖ వారు నోటీసులు ఇస్తే ఇట్టి నోటీసులను ఆసరా చూయించి గత నాలుగు రోజులు కిందట ఏర్గెట్ల మండలం తాళ్ల రాంపూర్ కు చెందిన 32 గీతా కార్మిక కుటుంబాలు, 12 దళిత కుటుంబాలను గ్రామ బహిష్కరణ చేయడం అన్యామని, రాజ్యాంగం ద్వారా ఏర్పాటు అయిన ప్రజాస్వామ్యం కాకుండా స్థానికంగా వీడీసీల పేరుతో ఆధిపత్యం చలాయిస్తూ కొన్ని వర్గాల వారిపై అన్యాయంగా గ్రామ బహిష్కరణ చేస్తుంటే స్థానిక ప్రజాప్రతినిధులు, చట్టం ఏం చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా వీడీసీలు చేస్తున్న అన్యాయాలను గుర్తించి వీడీసీలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు బి.రఘురాం, ఫిరోజ్ ఆలీ,బీవీఎం రాష్ట్ర కోఆర్డినేటర్ బట్టు శ్రీధర్, వీడీసీ బాధితులు సుదర్శన్,ఉత్కం నర్సాగౌడ్, దిబ్బ, దేవదాస్, లింగాల, శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహానికి

# నివాళ్ళర్పించిన టీపీసీసీ చీఫ్



ఇందూర్, బతుకమ్మ : నగరంలోని వినాయక్ నగర్ లోని హనుమాన్ జంక్షన్‌లో గల చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ చాకలి ఐలమ్మ చేసిన పోరాటాన్ని, ఆమె ధైర్యసాహసాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, నగేష్ రెడ్డి, నూడా చైర్మన్ కేశ వేణు, రామ్ భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మహేష్ కుమార్ గౌడ్



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : నగరంలోని జెండా బాలాజీ ఆలయంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, నగేష్ రెడ్డి, నూడా చైర్మన్ కేశ వేణు, రామ్ భూపాల్, జీవి రామకృష్ణ, కార్పొరేటర్లు ఆదిత్య పాటిల్, ప్రవీణ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్చరీ క్రీడా విద్యార్థుల్లో ఏకాగ్రత, లక్ష్యసాధనను పెంపొందిస్తుంది

## తిరుమలాపూర్‌లో అర్చరీ సెలక్షన్స్‌లో ఎంఈవో నాగేశ్వరరావు



బాన్సువాడ, బతుకమ్మ : ఆర్చరీ క్రీడా విద్యార్థుల్లో ఏకాగ్రత, లక్ష్యసాధన, పట్టుదలను పెంపొందిస్తుందని, పట్టుదలను పెంపొందిస్తుందని మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్ ) ఆధ్వర్యంలో ఆర్చరీ క్రీడాంశంలో జిల్లా స్థాయి సెలక్షన్ పోటీలు తిరుమలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఎస్జీఎఫ్ కన్వీనర్, మండల విద్యాశాఖ అధికారి పి. నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు కూడా క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీలను నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ జిల్లా సెక్రటరీ ఈద శ్రీధర్, తిరుమలాపూర్ గ్రామ సర్పంచ్ సాయిగౌడ్, ఉప సర్పంచ్ ఖలీల్, ఉమ్మడి జిల్లాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు (పీడీలు), వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



# టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన పీఆర్ టీయూ నూతన కార్యవర్గం



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ఇటీవల నూతనంగా ఎన్నికైన పీఆర్ టీయూ జిల్లా నూతన కార్యవర్గం టీపీసిసి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసారు. శనివారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో పిఆర్టియూ నూతన జిల్లా అధ్యక్షులు అంబెల్లి శంకర్, ప్రధాన కార్యదర్శి గంగోని కిషన్ లు మహేష్ కుమార్ గౌడ్ కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.. అనంతరం వారు మహేష్ కుమార్ గౌడ్ తో పలు సమస్యలను విన్నవించారు. రాష్ట్రంలోని ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యను అమలుపరిచేందుకు గత సంవత్సరం 105 పాఠశాలకు అనుమతినిచ్చిందని, అలాగే ఈ సంవత్సరం జిల్లాలోని 112 పాఠశాలల కు అనుమతినిచ్చిందనీ ఆ పాఠశాలలకు కావలసిన ఇన్స్ట్రక్టర్లను, ఆయాలను నియమించకపోవడం వలన ఆ పాఠశాలలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలలో ఆయాలను ఇన్స్ట్రక్టర్లను త్వరగా నియమించవలసిందిగా కోరారు. అదేవిధంగా గత సంవత్సరం నియమించబడిన ఇన్స్ట్రక్టర్లకు, ఆయాలకు వేతనాలు అందకపోవడం వలన ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాటిని కూడా పరిష్కరించాల్సిందిగా కోరారు. గత సంవత్సరం 10 పాఠశాలల్లోని స్కావెంజర్లకు సుమారు నాలుగు నెలల శాలరీస్ ఇవ్వకపోవడం వలన వారందరూ కూడా ఆందోళన చెందుతున్నారని శాలరీస్ ని త్వరగా జమ చేయాలని కోరారు. అలాగే ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన పీఆర్ సీ, సీపీఎస్ రద్దు డీఏల గురించి ముఖ్యమంత్రితో చర్చించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్టియు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శిలు పెంట జలంధర్, వెంకటేశ్వర్ గౌడ్, లక్ష్మణ్ పటేల్, కృష్ణారెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చిలుక శ్రీనివాస్, నిజామాబాద్ రూరల్ అధ్యక్షులు వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి కిషన్, నిజామాబాద్ నార్త్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, ఆర్మూర్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీ నారాయణ, పిఆర్ టియు మండల బాధ్యులు దయాకర్, కిషోర్, సుంకరి నరేష్, విశ్రాంత ఉపాధ్యాయులు రాజేందర్ పాల్గొన్నారు.

## షాహిద్ భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడుదాం..



మోస్రా, బతుకమ్మ : మోస్రా మండల కేంద్రంలో లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భగత్ సింగ్ 119వ జయంతి సందర్భంగా అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిస్తూ పిడిఎస్ యు-పి వై ఎల్-పీ వో డబ్ల్యుల ఆధ్వర్యంలో శనివారం సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు పిఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు బి.నాగమణి అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో ముఖ్య వక్తగా సి.పి.ఐ (ఎం.ఎల్) మాస్ లైన్ బోధన్ డివిజన్ కమిటీ సహాయ కార్యదర్శి బి.మల్లేష్ మాట్లాడుతూ.. అమెరికా ఆధిపత్య ధోరణులు, యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య, ప్రగతిశీల శక్తులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. షాహిద్ భగత్ సింగ్ చూపిన ధైర్యం, త్యాగం, సామాజిక మార్పు కోసం సాగించిన పోరాట స్ఫూర్తితో యువత, విద్యార్థులు, మహిళలు ముందుకు సాగాలని, ప్రపంచంలో శాంతి, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం ప్రజల ఐక్య పోరాటాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షురాలు బి. నాగమణితో పాటు ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు సుజాత , శకుంతల హై స్కూల్ హెచ్ఎం బి.సాయిలు, ఉపాధ్యాయులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చీఫ్ ఎలక్షన్ కమిషన్ జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే అరెస్టు చేయాలి



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : సర్ ప్రక్రియ పేరుతో భారతదేశం లో ఉన్నటువంటి రాజ్యాంగాన్ని ఆబాసు పాలు చేయడానికి మనువాదుల చెంచా అయిన చీఫ్ ఎలక్షన్ కమిషన్ జ్ఞానేష్ కుమార్ ను వెంటనే అరెస్టు చేయాలని లేనియెడల రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ధర్నాలు, నిరసనలు నిర్వహిస్తామని ఆర్ పి ఐ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ నీరడీ లక్ష్మణ్ పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి రానప్పుడు సంపన్నులకు విద్యావంతులకు మాత్రమే ఓటు వేసే హక్కు ఉండేది, రాజ్యాంగం అమలు అయినా తర్వాత వందల కోట్లు ఉన్నవారికి ఒకే ఓటు కూలీ నాలీ చేసుకునే వారికి ఒకే ఓటు రాజ్యాంగం తీసుకువచ్చిందన్నారు. దానిని అబాసుపాలు చేయడానికి మనువాదుల చెంచా అయిన జ్ఞానేష్ కుమార్ ఎన్నికల ప్రక్రియను తప్పుదోవ పట్టించడానికి దేశంలో కోటి 97 లక్షల ఓట్లను గల్లంతు చేసిన దుర్మార్గుడని అన్నారు. కాబట్టి ఆయనను వెంటనే అరెస్టు చేసి కొత్త కమిషన్ ను నియమించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాస్తారోకోలు, ధర్నాలు నిరసనలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల సంతోష్, జిల్లా కార్యదర్శి మల్లేష్, పట్టణ కార్యదర్శి జి. లక్ష్మణ్, కార్మిక నాయకుడు మోతే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడి ఆశా వర్కర్ల సమస్యలపై పోరాటాలకు సన్నద్ధం కావాలి

## సిఐటీయు పిలుపు




ఇందూర్, బతుకమ్మ :కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఢిల్లీ కేంద్రంగా డిసెంబర్ నెలలో కార్మిక వర్గ పోరాటాన్ని జయప్రదం చేయాలని అందుకు కార్మికులు సన్నద్ధం కావాలనీ సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారంసిఐటియూ కార్యాలయంలో అంగన్వాడి ఆశ వర్కర్స్ యూనియన్ సంయుక్త జిల్లా కమిటీ సమావేశం స్వర్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ బాబు మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాశి కార్పొరేట్ కంపెనీలకు ప్రభుత్వ రంగ సంస్థలను కట్టబెట్టడాన్ని నిరసిస్తూ జరిగే ఆందోళనలు అన్ని రంగాల కార్మికులతో పాటు స్కీం వర్కర్లు పాల్గొనాలని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కన్నా ముందు కార్మికులకు ఇచ్చిన హామీలు కనీస వేతనాల అమలు ఉద్యోగ భద్రత తదితర సమస్యల పైన అక్టోబర్ 25,26వ తేదీలలో ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నాకు పిలుపునివ్వడం జరిగిందని వారు తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ??ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు జరపాలని చలో హైదరాబాద్ పిలుపును విఫలం చేయటానికి మహిళలను అర్ధరాత్రులు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధంచటాన్ని వ్యతిరేకించటం జరిగింది. నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని వారు తెలిపారు. అందువల్ల తమ సమస్యల పరిష్కారం కోసం రాబోయే కాలంలో జరిగే పోరాటాలకు కార్మిక వర్గం సన్నద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు చంద్రకళ, లక్ష్మి, వసంత, జగదాంబ,ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు సుకన్య, రేణుక, నర్సు, శోభ, లక్ష్మి, తదితరులతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏర్గట్లలో ఘనంగా జరుపుకున్న

# ఈరవత్రి అనిల్ జన్మదిన వేడుకలు

## ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ డెలికేట్ రేండ్ల రమేష్





ఏర్గట్ల, బతుకమ్మ:మాజీ బాల్కొండ నియోజకవర్గ శాసనసభ్యుడు ఈరవత్రి అనిల్ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అరటి పండ్లు స్వీట్లు పంచి ఘనంగా జరుపుకున్నారు. ఇట్టి సందర్భంగా ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ బాల్కొండ మాజీ శాసనసభ్యుడు ఈరవత్రి అనిల్ ఫోటోతో ఉన్న కేక్ కట్ చేసి స్వీట్స్ పండ్లు పంపిణీ పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ డెలికేట్ రేండ్ల రమేష్, మాజీ ఏర్గట్ల మండల అధ్యక్షుడు సోమ దేవ రెడ్డి, దోశీచంద రవి రెడ్డి, సున్నపు శ్రీనివాస్, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ డెలికేట్ ఆడెం గంగ ప్రసాద్, మండల మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు మునీర్, తడపాకల్ జింక అన్వేష్ యాదవ్, నాగేంద్రనగర్ సామ్సన్, జుంగల గణేష్, దొబ్బల మహేష్, మండల పరిధిలోని గ్రామ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కర పనులకు అత్యంత ప్రాధాన్యత

### లెక్టర్ భవేష్ మిశ్రా






నిజామాబాద్ అర్బన్ , బతుకమ్మ : గోదావరి పుష్కర పనులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఇప్పటికే కందకుర్తి, యంచ వద్ద భక్తుల సౌకర్యార్థం పుణ్య స్నానాలు ఆచరించేందుకు వీలుగా సదుపాయాల కల్పన కోసం పనులను ప్రారంభించడం జరిగిందని కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో కలిసి హైదరాబాద్ నుండి శనివారం రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంత రావులు ఆయా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. గోదావరి పుష్కరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ప్రభుత్వం సంకల్పించిన దృష్ట్యా, పుష్కర ఘాట్ల వద్ద విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. పుష్కరాలకు గడువు సమీపిస్తున్నందున పనులను తక్షణమే చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న సందర్భంగా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లాలోని కందకుర్తి పుష్కర క్షేత్రంతో పాటు బాసరకు ఆనుకుని అత్యంత చేరువలో ఉన్న యంచ వద్ద వద్ద ఎండోమెంట్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ తదితర శాఖల ఆధ్వర్యంలో పనులు చేపట్టేందుకు వీలుగా శంకుస్థాపనలు పూర్తయ్యాయని తెలిపారు. కందకుర్తి వద్ద గోదావరిలో నీటి ప్రవాహం ఉన్నందున కొత్త పుష్కరఘాట్ నిర్మాణానికి మరికొంత సమయం పడుతుందని అన్నారు. ఎస్సారెస్పీ లో ప్రస్తుతం 46 టీ.ఎం.సీల వరకు నీరు నిలువ ఉందని, 20 నుండి 25 టీ.ఎం.సీలకు నీటి మట్టం చేరిన మీదట పుష్కర ఘాట్ పనులు చేపట్టేందుకు వీలుంటుందని తెలిపారు. మిగితా పనులను వెంటదివెంట చేపట్టి, మైల్ స్టోన్ ప్రకారం పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నామని, మార్చి నెలాఖరు నాటికి అన్ని పనులు పూర్తయ్యేలా స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్తున్నామని అన్నారు. కందకుర్తి, యంచతో పాటు జిల్లాలోని గోదావరి పరీవాహక ప్రాంతాలైన తుంగిని, పోచంపాడ్, తడ్ పాకల్ తదితర పుష్కర ప్రదేశాల వద్ద పుణ్య స్నానాలు ఆచరించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు వీ.ఐ.పీలు, వీ.వీ.ఐ.పీలు తరలివచ్చే అవకాశాలు ఉన్నందున వాహనాల పార్కింగ్, సరైన రోడ్డు వసతి, అత్యవసర ఎగ్జిట్ వంటి అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. పుష్కర ఘాట్ల వరకు అప్రోచ్ రోడ్లు, ఘాట్ల మరమ్మతులు వంటి పనులను ప్రాధాన్యతాక్రమంలో చేపట్టేలా అధికారులకు దిశానిర్దేశం చేశామన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీ.ఆర్.ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, ఎండోమెంట్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయాల సాధనకు కృషి చేయాలి

### ఘనంగా జయంతి ఉత్సవాలు





నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాల సాధనకు అంకిత భావంతో కృషి చేయాలని ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, అదనపు కలెక్టర్ భుజంగరావు పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని శనివారం వినాయక్ నగర్ హనుమాన్ జంక్షన్ వద్ద గల చాకలి ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్సీ, అదనపు కలెక్టర్, ఇతర జిల్లా శాఖల అధికారులు, వివిద కుల సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ జయంతి సభ జరిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేశారని గుర్తు చేశారు. హక్కుల కోసం రాజీలేని పోరాటం చేసి స్ఫూర్తిని నింపారని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి. శాఖ అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# హైమద్ బీఈడీ కళాశాలలో ఘనంగా స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం

### ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిద్దాం – స్వచ్ఛ భారత్‌ను నిర్మిద్దాం అంటూ అవగాహన







భిక్కనూరు, బతుకమ్మ :కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతా హి సేవా 2026 17 సెప్టెంబర్ – 2 అక్టోబర్ కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు నార్త్ తెలంగాణ ఎక్స్ ప్రెస్ వే ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో భిక్కనూరు మండలంలోని హైమద్ బీఈడీ కళాశాలలో ప్లాస్టిక్ వాడకంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. వెట్రీస్ మేనేజర్ దుర్గాప్రసాద్, టిబిఆర్ మేనేజర్ ముని ప్రకాష్ మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న స్వచ్ఛ భారత్ సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. నేడు విచ్చలవిడిగా వాడుతున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల భూమి, పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటుందని, దీనిని నివారించడానికి ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కు బదులుగా గుడ్డ సంచులను వాడాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించి, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల ఆవరణలో, పరిసర ప్రాంతాల్లో శుభ్రతా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రతీ ధనుంజయ్, వినయ్, సచిన్ హైమద్ బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ డా.హనీఫ్ పాషా అధ్యాపకులు కల్పన, అర్చన, సంధ్య విద్యార్థినీ విద్యార్థులు టోల్ ప్లాజా సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గణనాథుని లడ్డును వేలంలో రూ. 11,111 కు కైవసం చేసుకున్న తాహేర్



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండల కేంద్రంలోని శ్రీ నవయుగ గణేష్ మండలిలో కొలువుతీరిన గణనాథునికి 11 రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం రాత్రి గణేష్ నిమజ్జన శోభయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం లడ్డు వేలం పాట నిర్వహించగా, మండలంలోని అంబం(ఆర్) గ్రామానికి చెందిన తాహెర్ (ఆంధ్రజ్యోతి రిపోర్టర్) గణనాథుని చేతిలో ఉన్న లడ్డును రూ. 11,111 కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా తాహేర్ కు గణేష్ మండలి నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండలి నిర్వాహకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో

# చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళ్ళు



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : చాకలీ ఐలమ్మ 131వ జయంతిని పురస్కరించుకుని నగరంలోని వినాయకనగర్ లో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. తెలంగాణ ధీర వనిత, కేవలం మహిళా లోకానికే కాకుండా యావత్ తెలంగాణకు స్ఫూర్తినిచ్చిన చాకలీ ఐలమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ టౌన్ ప్రెసిడెంట్ యెండల ప్రసాద్,దర్శనం దేవేందర్,రేఖ,బాలయ్య,సాయి నిఖిల్,అనిల్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్ అల్ ఖువైన్‌లో ఘనంగా గణేష్ నిమజ్జనం ఉత్సవాలు



హైదరాబాద్, బతుకమ్మ :దుబాయ్ లోని ఉమ్ అల్ ఖువైన్ (యు ఏ క్యూ)లో ప్రవాస భారతీయులు శుక్రవారం గణేష్ నిమజ్జనం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు . తెలంగాణకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో, భజన సంకీర్తనలతో గణనాథుడికి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా భక్తులు నృత్యాలు, జై గణేశ్ నినాదాలతో నిమజ్జనం కార్యక్రమం ఉత్సాహభరితంగా నిర్వహించారు . తెలంగాణ ప్రజలు ఐకమత్యంతో, సాంప్రదాయబద్ధంగా ఉత్సవాల్లో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు భక్తులకు, కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# చాకలి ఐలమ్మకు మాజీ మంత్రి నివాళి



హైద్రాబాద్, బతుకమ్మ :వీర వనిత చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి శనివారం ఐలమ్మకు ఘనంగా నివాళు లార్పించారు. ఇందులో భాగంగా హైదరాబాద్ లోని తన నివాసంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వీరవనీత ఐలమ్మ పోరాట పటిమ, ఆమె సేవలను ప్రశాంత్ రెడ్డి కొనియాడారు.

# గంగమ్మ ఒడికి గణనాథుడు

మాక్లూర్, బతుకమ్మ :మాక్లూర్ మండలంలోని వివిధ గ్రామాల్లోని గణనాథులు అత్యంత భక్తిశ్రద్ధలతో డప్పు వాయిదాల మధ్య గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి గ్రామంలో కురుమ సంఘ నాయకులు డీజే సప్పులకు స్వస్తి చెప్పి కళాకారుల బృందంతో ఆటపాటలతో డోలు సన్నాయిల మధ్య వినాయక నిమజ్జనం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు.



## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



మోర్తాడ్, బతుకమ్మ మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శని వారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సర్పంచ్ పుప్పాల నరేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి, ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు చిరస్మరణీ యవ ని కొనియాడారు. బహుజన మహిళల ఆత్మగౌరవానికి ఆమె ప్రతీకగా నిలిచారని, ఆమె జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో రజక సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ భూములకు సరిహద్దు లేకపోవడంతో కబ్జాలు

### వెంటనే సర్వే చేసి కంచె వెయ్యాలని ప్రజలు డిమాండ్



భిక్కనూర్,బతుకమ్మ : భిక్కనూరు మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సిద్ధరామేశ్వర ఆలయానికి చెందిన సుమారు 200 ఎకరాల భూమికి ఇప్పటివరకు సరిహద్దులుగుర్తించకపోవడంతో అవి కబ్జాకు గురి అయ్యాయని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆలయ ఆస్తులు ఎంత ఉన్నాయి? ఎక్కడ ఉన్నాయని వివరాలు రికార్డులో ఉన్న క్షేత్రస్థాయిలో సరిహద్దురాలు గాని కంచే గాని లేకపోవడంతో కొందరు ఆక్రమించుకుంటున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. దీనివల్ల ఆలయ ఆదాయం తగ్గడమే కాకుండా పూజలు ఉత్సవాలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వారు తెలిపారు ఈ సమస్యను పలు మాలు దేవాదాయ శాఖ రెవెన్యూ అధికారులు దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు వాపోతున్నారు. వెంటనే అధికారులు వచ్చి ఆలయ భూములను సర్వే చేయాలి సరిహద్దులు గుర్తించి రాళ్లు పాతాలి కబ్జాకు గురి కాకుండా పూర్తిగా కంచే ఏర్పాటు చేయాలి. దేవుడి భూమిని కాపాడుకోవడం మన అందరి బాధ్యత సరిహద్దులు గుర్తించి కంచే వేస్తేనే భవిష్యత్తులో కబ్జాలు ఆగుతాయని గ్రామస్తులు అంటున్నారు. భూములను లీజుకు ఇచ్చిన అందులో రాళ్ళను సైతం అమ్ముతున్నారు అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు.

## ఇందల్వాయిలో ఘనంగా గణేష్ నిమజ్జనం



ఇందల్వాయి, బతుకమ్మ :ఇందల్వాయి మండలం లోని వివిధ గ్రామాలలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర శనివారం ఘనంగా నిర్వహించారు. శోభ యాత్ర సందర్భంగా గ్రామాలలో అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందు జాగ్రత్తలు పోలీసులు తీసుకున్నారు, ఎవరైనా అనుమానాస్పద స్థితిలో సంచరించిన వారిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ మేరకు ఎస్సై భూక్య సుమలత ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు, మండలంలోని ఇందల్వాయి, గన్నారం సిర్నాపల్లి, నల్లవెల్లి, ఎల్లారెడ్డిపల్లి, మల్లాపూర్ లోలం, హంసన్పల్లి, తదితర గ్రామాలలో గణేష్ నిమజ్జనం శోభయాత్ర ఘనంగా నిర్వహించారు, గణేష్ శోభయాత్ర సందర్భంగా గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది, ప్రతి గ్రామంలో గణేష్ శోభయాత్రను ఉద్దేశించి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై శోభయాత్ర నిర్వహించారు.



# లబ్ది దారుల ఎంపికలో రెవెన్యూ చేతి వాటం





**– ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్న అధికారులు....**

**– లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలి...**

రుద్రూర్, బతుకమ్మ : నిరుపేదలకు పంపిణి చేయనున్న రెండు పడకల గదుల ఇళ్ల వ్యవహారంలో రెవెన్యూ అధికారులు చేతి వాటం ప్రదర్శిస్తున్నట్లు పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బలహీన వర్గాల కోసం రుద్రుర్ గ్రామంలో నిర్మించిన 150 ఇళ్ల పంపిణిలో అధికారులు ఇష్టారాజ్యశీగా వ్యవహారిస్తున్నారని పలువురు లబ్ది దారులు వాపోతున్నారు. ఇటీవల లబ్ది దారుల ఎంపిక కోసం గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను కోరారు. గ్రామంలోని 480 మంది నిరుపేదలు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 287 మంది అర్హులుగా గుర్తించినట్లు తహసీల్దార్ కార్యాలయంలో నోటీసు బోర్డు పై ఉంచారు. నోటిసు బోర్డు పై ఉం చిన లబ్ది దారుల జాబితా కాకుండా మరో రహస్య జాబితా తయారు చేశారనే విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. గ్రామ సభ నిర్వహించి లబ్ది దారులను ఎంపిక చేయవలిసి ఉండగా, అధికారులు ముఖ్య ప్రజా ప్రతినిధి మధ్య దళారుల వత్తిళ్ళకు అనుకూలంగా పని చేస్తున్నట్లు తెలుస్తుంది. అదేవిధంగా గ్రామ సభ నిర్వహిం చకుండా లబ్ధిదారులను ఎంపిక చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు పలు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. కొందరు వ్యక్తులు ఇళ్ళు ఇప్పిస్తామని లబ్ది దారుల నుంచి పెద్ద మొత్తంలో సొమ్ములు వసూలు చేసినట్లు తెలుస్తుంది. బిఆర్ఎస్ పార్టీ నాయకులు తహ సీల్దార్ ను కలిసి గ్రామ సభ నిర్వహించి లక్కీ డ్రా ద్వారా లబ్ది దారులను ఎంపిక చేయాలని సూచించారు. ఏక పక్షంగా లబ్దిదారుల ఎంపిక చేపడితే తహసిల్దార్ పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

## పెద్ద మల్లారెడ్డిలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



భిక్కనూరు,బతుకమ్మ: భిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఐలమ్మ విగ్రహానికి సర్పంచ్ సాయ గౌడ్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సర్పంచ్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం ఐలమ్మ చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఐలమ్మ ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఆమె ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామవార్డు సభ్యులు శ్రీనివాస్, గ్రామ పెద్దలు, రజక సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

## చాకలి ఐలమ్మకు నివాళ్లర్పించిన ఈరవత్రి రాజశేఖర్

ఆలూర్, బతుకమ్మ : ఆలూర్ మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఈరవత్రి రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ సమాజంలో ఆత్మగౌరవ పోరాటానికి, హక్కుల సాధనకు చాకలి ఐలమ్మ ఒక నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. నైజాం నవాబుల, దొరల అరాచకాలకు వ్యతిరేకంగా తలవంచకుండా పోరాడిన ఆమె ధైర్యం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. నాడు ఐలమ్మ సాగించిన భూపోరాటం, వీరత్వం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ముఖ్యంగా బహుజన వర్గాల అభ్యున్నతికి, హక్కుల రక్షణకు అందరూ ఐక్యంగా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఈఆర్ ఫౌండేషన్ ద్వారా మండలంలో ఇలాంటి వీరుల స్ఫూర్తితో సామాజిక సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని రాజశేఖర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆలూరు మాజీ సర్పంచ్ సాకలు మీరా గంగారాం, బహుజన ఐక్యవేదిక ఆర్మూర్ నియోజక వర్గం జాక్ ఇంచార్జ్ గుత్ప ప్రేమ్ కుమార్, సంజీవ్,అర్గుల్ సురేష్, సీనియర్ నాయకులు గుత్ప సురేష్,నారాయణ గౌడ్, దినేష్, టైలర్ గుజరాతీ వినోద్, ఇమ్రాన్ తదితరులున్నారు.



## బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షునిగా ఎడ్ల బాలకృష్ణ



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ :నిజామాబాద్ బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షునిగా ఎడ్ల బాలకృష్ణ నియమితులయ్యారు. నగరంలోని శివాజినగర్ కు చెందిన ఎడ్ల బాలకృష్ణ మొన్నటి వరకు నిజామాబాద్ అర్బన్ ఎస్సీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ గా పని చేశారు. గతంలో నిజామాబాద్ బీజేపీ పట్టణ కార్యదర్శిగా రెండుసార్లు పని చేశారు. నిజామాబాద్ నగరంలోని ఖిల్లా మండలం కార్యదర్శిగానూ పని చేశారు. తనను ఉపాధ్యక్షునిగా నియామకానికి కృషి చేసిన నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోతుల పురుషోత్తంకు ధన్యవాదాలు తెలిపారు.

### బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా కార్యవర్గం నియామకం

నిజామాబాద్ జిల్లా దళిత మోర్చా కార్యవర్గాన్ని నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు పోతుల పురుషోత్తం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా బీజేపీ అధ్యక్షులు దినేష్ కులాచారి ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లాలోని ఆరు నియోజకవర్గాల పరిధికి చెందిన ఎస్సీ మోర్చా నాయకులకు జిల్లా కార్యవర్గంలో చోటు కల్పించినట్లు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులుగా పోగుల సాయికృష్ణ, మురళికృష్ణ, బొల్లం అరుణ్, దాయ ప్రవీణ్, ఎడ్ల బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శులుగా గుంజాల నాగభూషణ్, పులి యుగంధర్, కార్యదర్శులుగా బుడ్డ సృజన్, గొల్లపల్లి శ్రీనివాస్, అఖిలేష్ కుమార్, రాహుల్, గజ్జల శంకర్ ను నియమించారు. కోశాధికారిగా పవార్ సాయినాథ్, కార్యవర్గ సభ్యులుగా సిరికెల సతీష్, బి.సంతోష్, పల్లె మధుకర్, మల్లెపూల రాజు, సందిటి సాయిలు, అంగరి రాజలింగం, గైని శ్రీనివాస్, బాబురావు, అవినాష్, మిర్యాల శంకర్, బేగరి వినోద్, మహేంధర్ లను నియమించారు. సంబంధిత నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని జిల్లా అధ్యక్షులు పురుషోత్తం తెలిపారు.

## దీర్ఘ కాలిక సెలవులో రుద్రూర్ ఎంపిడిఓ..

### రుద్రూర్ ఇంచార్జీ ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ రెడ్డి..



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాల గంగాధర్ ధీర్ఘ కాలిక సెలవు పై వెళ్లారు. గ్రామంలో 150 డబుల్ బెడ్ రూం ఇళ్ళు నిర్మించారు. వీటి పంపిణి వ్యవహారం పై పలు ఆరోపణలు వెల్లువెత్తాయి. లబ్దిదారుల జాబితా, దరఖాస్తుల స్వీకరణ వంటి అంశాలలో ఎంపిడిఓ ఏక పక్షంగా వ్యవహారిస్తున్నారని పలువురు జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీనితో ఉన్నతాధికారుల సూచన మేరకు ఆయన సెలవు పై వెళ్లినట్లు తెలుస్తుంది. కోటగిరి మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ రెడ్డి రుద్రూర్ ఇంచార్జీ ఎంపిడిఓ గా బాధ్యతలు స్వీకరించారు.

# ప్రతి గ్రామ పంచాయతీకి సొంత భవనం





హైదరాబాద్, బతుకమ్మ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ప్రతి గ్రామ పంచాయతీకి సొంత భవనం ఉండేలా స్యాచురేషన్ మోడ్‌లో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాన్ని చేపడుతున్నామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క తెలిపారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో శనివారం ఉమ్మడి నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్ జిల్లాల ప్రాంతీయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ తెలంగాణలో ప్రస్తుతం 5118 గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు లేవని, ఆయా గ్రామ పంచాయతీలకు భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం రూ.1000 కోట్ల నిధులను మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. ఇప్పటికే 3269 గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణ పనులు 70 శాతం మేర పూర్తయ్యాయని, మిగిలిన పనులను కూడా ఈ ఏడాదిలో పూర్తి చేసేలా లక్ష్యంతో పనిచేస్తున్నామని వెల్లడించారు.

### 8 వేల గ్రామాల్లో మహిళా సంఘాల భవనాలు

గ్రామ పంచాయతీ భవనాలతో పాటు రాష్ట్రంలోని 8 వేల గ్రామాల్లో మహిళా సంఘాల భవనాలను నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.800 కోట్ల నిధులను మంజూరు చేసిందని, ఇప్పటికే నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయని చెప్పారు. మహిళా సంఘాలకు సొంత భవనాలు అందుబాటులోకి వస్తే మహిళలు తమ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించుకునేందుకు అవకాశం కలుగుతుందని మంత్రి అన్నారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో గ్రామీణ రహదారులను హ్యామ్ విధానంలో నిర్మిస్తున్నామని, దేశంలోనే తొలిసారిగా ఈ విధానాన్ని గ్రామీణ రహదారుల నిర్మాణానికి వినియోగిస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు. హ్యామ్ ప్రాజెక్టు కింద ఉమ్మడి నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో 3861 కిలోమీటర్ల మేర రహదారులను నిర్మిస్తున్నామని, ఇందుకోసం సుమారు రూ.3382 కోట్లు ఖర్చు చేయనున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ ప్రాజెక్టు మొదటి విడతలో చేపడుతున్న రహదారుల్లో సుమారు 50 శాతం రహదారులు ఈ నాలుగు జిల్లాల్లోనే ఉన్నాయని, అందువల్ల అధికారులు, కాంట్రాక్టర్లు ప్రత్యేక శ్రద్ధతో పనులు చేపట్టాలని ఆదేశించారు.

### ఎల్‌నినో నేపథ్యంలో తాగునీటిపై ముందస్తు చర్యలు

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రానున్న వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. ఈ నాలుగు జిల్లాల్లోని 19 రిజర్వాయర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నామని, సింగూరు మినహా మిగిలిన రిజర్వాయర్లలో తగినంత నీటి నిల్వలు ఉన్నాయని తెలిపారు.సింగూరు రిజర్వాయర్‌లో ఆశించిన స్థాయిలో నీటి నిల్వలు లేనందున అక్కడ ప్రత్యేక అధికారిని నియమించి తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆదేశించారు.

సింగూరుకు నిజాంసాగర్ నుంచి నీటిని తరలించే చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. సింగూరులో ప్రస్తుతం సుమారు 54 రోజులకు సరిపడా తాగునీటి నిల్వలు ఉన్నాయని, స్థానిక నీటి వనరులను వినియోగించుకోవడం ద్వారా సుమారు 75 రోజుల వరకు తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు.వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రతి మండలానికి ముగ్గురు సభ్యులతో డ్రింకింగ్ వాటర్ మేనేజ్‌మెంట్ కమిటీ ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు.

## ఏర్గట్ల మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

### ఉప సర్పంచ్‌ల జిల్లా ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ మూడ్ దయానంద్

ఏర్గట్ల,బతుకమ్మ :మండల కేంద్రంలో ఉప సర్పంచ్ ల ఫోరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మూడ్ దయానంద్,బహుజన నాయకుడు అచ్చ సునీల్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.మొదటగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బట్టపూర్ గ్రామ ఉప సర్పంచ్ ముడ్ దయానంద్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ చరిత్రలో భూమి,ఆత్మ గౌరవం,సామాజిక న్యాయం కోసం పోరాడిన ప్రముఖ మహిళా పోరాట యోధురాలని,ఆ కాలంలో తెలంగాణలో భూస్వాములు,దొరలు,దేశ్ ముఖ్ లు అధిపత్యంతో బడుగు బలహీన వర్గాల వారు ఆరుగాలం కష్టపడి పండించిన దాన్యం బస్తాలను ఎత్తుకెల్లాడానికి ప్రయత్నం చేయడం పంటలను ధ్వంసం చేయడం కష్టపడ్డ సామాన్య ప్రజలను ఎన్నో రకాలుగా ఇబ్బందికి గురి చేయడంతో భూస్వాములు దొరలు దేశ్ ముఖ్ లకు చాకలి ఐలమ్మ ఎదురు తిరిగి సామాన్య ప్రజలకు అండగా నిలిచరని తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జీవిత చరిత్రను ప్రజలు తెలుసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ ల ఫోరమ్ నిజామాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మూడ్ దయానంద్,బహుజన నాయకుడు అచ్చ సునీల్, మేహబూబ్,మల్లన్న యాదవ్,అమృత్, ప్రకాష్,దొర మోహన్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లే రోడ్లు వదలని అక్రమార్కులు

## రియల్ ఎస్టేట్ వ్యాపారులకు వరంగా మారుతున్న సమీకరణాలు

## పట్టించుకోని ప్రభుత్వ అధికారులు







ఇందల్వాయి, బతుకమ్మ : ఇందల్వాయి మండలంలోని వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లే రహదారిని సైతం అక్ర మార్కులు వదలడం లేదని ఆరోపిస్తూ ఇందల్వాయి గ్రామంలోని సర్వే నెంబర్ 1139 లో రహదారి వెడల్పు కోసం గత 30 ఏళ్లుగా రహదారికి ఇరువైపులా కడీలను పాతినప్పటికీ చుట్టుపక్కల రైతులు వ్యవసాయ క్షేత్రానికి వెళ్లే రహదారిని సైతం వదలకుండా కబ్జా చేయడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని అదే ప్రాంతానికి చెందిన రైతులు తీవ్ర అసహన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి ఇందల్వాయి గ్రామ శివారులో 1139 సర్వే నెంబర్ నుండి దళితుల భూములకు వెళ్లే రోడ్డును రియల్ ఎస్టేట్ వ్యాపారులు గోపిరెడ్డి ఇర్పన్న శ్రీనివాస్?కోమటి పద్మ గంగాధర్?వారితో పాటు కొందరు దళారులు సహకరిస్తుండడంతో రైతులకు పంట పొలాలకు వెళ్లే రోడ్డును మూసి వేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే రోడ్డు మూసి వేయడానికి హద్దులు తీసుకువచ్చి సంబంధిత రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అటు వైపు వెళ్లే దాదాపు పేద?మధ్యతరగతి రైతులు అధిక సంఖ్యలో ఉన్నారు??వారి పంట పొలాల్లోకి వెళ్లాలంటే నరకయాతనగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత రెవెన్యూ అధికారులు రోడ్డును సర్వే చేయించి రోడ్డు మార్గం కు హద్దులు చూపించాలని కోరుతున్నారు. గతంలో ఉపాధి హామీలో 2013?సంవత్సరంలో ఉపాధి కూలీలతో 18?ఫీట్ల విడల్పుతో రోడ్డు నిర్మాణం పనులను చేయించుకున్నట్లు చుట్టుపక్కల రైతులు తెలిపారు.దీనిపైన తక్షణమే రెవెన్యూ శాఖ అధికారులు తాహసిల్దార్ స్పందించి రోడ్డు పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. దీనికి చుట్టుపక్కల సంబంధిత రైతులు అంగికార పత్రం గతంలో 2013?సంవత్సరంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారికి ఇవ్వడం జరిగిందన్నారు.కావున మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో మరోసారి ఉపాధి హామీ పనిలో కూలీలతో రోడ్డు మరమ్మత్తులో చేయించి కూలీలకు రాకపోకలకు సౌకర్యంగా కల్పించే విధంగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల రైతులు దళిత మాల?మాదిగ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఎస్.యు.ఐ ఆధ్వర్యంలో ఘనంగా ఈరవత్రి అనిల్ జన్మదిన వేడుకలు



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్‌లోని స్నేహ సొసైటీలో ఎన్.ఎస్.యు.ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ మాజీ విప్ ఈరవత్రి అనిల్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు వరదబట్టు వేణురాజ్ కేక్ కట్ చేసి ఈరవత్రి అనిల్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నీతి, నిజాయితీ, నిబద్ధతకు మారుపేరుగా నిలిచే నాయకుడు ఈరవత్రి అనిల్ గారని, కార్యకర్తలకు ఆయన కొండంత ధైర్యమని అన్నారు. ఎమ్మెల్యేగా, ప్రభుత్వ విప్‌గా ఉన్న సమయంలో బాల్కొండ నియోజకవర్గ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు.పార్టీ అధికారంలో లేని సమయంలోనూ ప్రజల్లో నిరంతరం ఉంటూ, ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్న నాయకుడు ఈరవత్రి అనిల్ గారని అన్నారు. యువతను రాజకీయంగా ప్రోత్సహిస్తూ, కార్యకర్తలకు అండగా నిలుస్తూ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యుఐ నాయకులు గోపీ, రాజు, యాదవ్, కౌశిక్, బాబులు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మబద్ధమైన జీవితమే శ్రేయస్కరం: బౌద్ధ గురువు ధమ్మరక్షిత



మోర్తాడ్, బతుకమ్మ : మూర్ఖులతో కలిసి నడవడం కంటే అడవిలోని ఏనుగులా ఒంటరిగా ధర్మబద్ధమైన జీవితాన్ని గడపడమే శ్రేయస్కరమని బౌద్ధ గురువు ధమ్మరక్షిత పేర్కొన్నారు. శనివారం మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో మోక్షానంద బుద్ధ విహార్‌లో 'భాద్రపద పూర్ణిమ' (మధుర పౌర్ణమి) పురస్కరించుకుని ప్రత్యేక ప్రవచన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో ఉపాసకులు భీంసేన్ మహరాజ్, జాంబవ చమార్, ఉమేష్ మహరాజ్, డి.ఎల్ లింగం, అంగులి మాల, బి.రత్నం, లావణ్య, మమత మాల తదితరులు పాల్గొన్నారు.



## సిఇసీ జ్ఞానేశ్ కుమార్‌పై
# క్రిమినల్ దర్యాప్తు చేయండి'
### సూప్రీం కోర్టులో ఫీల్ దాఖలు



వెబ్ డెస్క్, బతుకమ్మ :చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై క్రిమినల్ దర్యాప్తు చేయండి అని సుప్రీంకోర్టులో అడ్వకేట్ శైలేంద్ర మని త్రిపాఠి పిల్ దాఖలు చేశారు. జ్ఞానేశ్ ఏకపక్షంగా వ్యవహరిస్తూ తన బాధ్యతల్ని ఉల్లంఘించారని పిల్‌లో ఆరోపణలు చేశారు. సీఈసీ తీసుకున్న నిర్ణయాలు, మార్గదర్శకాలు, సూచనలు, సాఫ్ట్ వేర్ మార్పులను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇద్దరు ఎన్నికల కమీషనర్ల ఆమోదం లేకుండా జ్ఞానేశ్ తీసుకున్న నిర్ణయాలను కొట్టివేయాలని పిల్‌లో వెల్లడించారు. ఓటర్ల రివిజన్ ప్రక్రియ కోసం అనేక నిర్ణయాలను తమ ఆమోదం లేకుండానే జ్ఞానేశ్ తీసుకున్నట్టు ఇద్దరు ఎన్నికల కమీషనర్ల ఆరోపణలు, సర్ ప్రక్రియతో సంబంధం ఉన్న అంశాల్లో 14 సార్లు సీఈసీ జ్ఞానేశ్‌ను సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి వ్యతిరేకించినట్లు వెలుగులోకి! ఓటర్ల జాబితా సవరణ పేరుతో.. అక్రమ రీతిలో ఓట్లను సైతం డిలీట్ చేసినట్లు జ్ఞానేశ్ కుమార్‌పై ఆరోపణలున్నాయి.

## మనస్థాపానికి గుర్రై ఉరి వేసుకుని
# యువకుని ఆత్మహత్య..



రుద్రూర్, బతుకమ్మ : మనస్థాపానికి గుర్రై ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకొని యువకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన అక్బర్ నగర్ గ్రామంలో చోటు చేసుకుంది. రుద్రూర్ ఎస్సై మనోజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. రుద్రూర్ మండలం అక్బర్ నగర్ గ్రామానికి చెందిన కట్టు రాహుల్ (28) అను వ్యక్తి కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో మధ్యాహ్నం బెడ్ రూమ్ లో గల ఫ్యాన్ కి చున్నితో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పంచనామా నిర్వహించి, పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై వెల్లడించారు.

## గుమ్మిర్యాల గ్రామపంచాయతీలో
# విజీపిపి ప్లానింగ్ ప్రాసెస్, సామాజిక చిత్రపటం



గుమ్మిర్యాల,బతుకమ్మ: గ్రామపంచాయతీ ఆవరణలో విజిపిపి ప్లానింగ్ ప్రాసెస్ పనుల భాగంలో సామాజిక చిత్రపటం,మౌలిక వనరుల చిత్రపటం అవగాహన సదస్సు గ్రామ సర్పంచ్,దేశ బోయిన జమున సంజీవ్ యాదవ్, ఉప సర్పంచ్ జెడి కిషోర్,ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి వీబి జిరాంజీ సిబ్బంది కారోబార్ చింత మారుతి,మహిళా సంఘాల సభ్యులు విబిజి రాంజీ కూలీలు పాల్గొనడం జరిగింది.

## మీ పిల్లలు ఫోన్లను చూస్తూ ఆహారం తింటున్నారా..
# అయితే జాగ్రత్త.. వైద్యుల హెచ్చరిక..



పిల్లలు భోజనం లేదా చిరుతిండి తినే సమయంలో టీవీ, మొబైల్ లేదా ట్యాబ్లెట్ వంటి వాటిని చూడడం ఇప్పుడు చాలా సాధారణంగా మారింది. అయితే ఇలా స్క్రీన్ చూస్తూ తినడం వల్ల పిల్లలు తాము ఎంత ఆహారం తీసుకుంటున్నారో, నిజంగా ఆకలిగా ఉందో లేదో గుర్తించలేకపోయే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. స్క్రీన్‌పై దృష్టి మళ్లడంతో ఆహారం రుచి, పరిమాణం, కడుపు నిండిన భావన వంటి సంకేతాలను పిల్లలు తక్కువగా గమనిస్తారు. అయితే స్క్రీన్ చూస్తే ప్రతి చిన్నారి తప్పనిసరిగా ఎక్కువగా తింటారని చెప్పడానికి ఆధారాలు లేవు. పరిశోధనల్లో తక్షణంగా తీసుకునే కేలరీలపై ప్రభావం అన్ని సందర్భాల్లోనూ ఒకేలా కనిపించలేదు. అంటే స్క్రీన్ ప్రభావం పిల్లల ప్రవర్తన, ఆహారం అందుబాటులో ఉండడం, స్క్రీన్‌పై చూస్తున్న కంటెంట్ వంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది.

### ఎక్కువ ఆహారం తినే చాన్స్..

అయితే స్క్రీన్ చూస్తూ తినడం వల్ల ప్రభావం ఆ సమయంలో తీసుకునే ఆహారానికే పరిమితం కాదని కొన్ని పరిశోధనలు సూచిస్తున్నాయి. భోజనం సమయంలో టీవీ చూడడం వల్ల తరువాతి భోజనంలో ఎక్కువ ఆహారం తీసుకునే అవకాశం ఉన్నట్లు 2025లో నిర్వహించిన ప్రయోగాత్మక అధ్యయనాల సమీక్షలో గుర్తించారు. స్క్రీన్‌పై దృష్టి కేంద్రీకరించడం వల్ల పిల్లలు తాము తిన్న ఆహారాన్ని సరిగ్గా గుర్తుంచుకోకపోవడం కూడా దీనికి ఒక కారణంగా ఉంటుందని భావిస్తు న్నారు. దీనికి తోడు టీవీ కార్యక్రమాలు, వీడియోలు, ఆటల్లో కనిపించే ఆహార ప్రకటనలు, బ్రాండెడ్ ఆహార పదార్థాలు, రుచికరమైన తినుబండారాల దృశ్యాలు పిల్లల్లో ఆహారం పట్ల ఆసక్తిని పెంచే అవకాశం ఉంది. సమీక్షించిన 35 అధ్యయనాల్లో 27 అధ్యయనాలు ఆహార ప్రకటనలు లేదా ఆహారానికి సంబంధించిన సంకేతాలతో ఎక్కువ ఆహారం తీసుకోవడాన్ని గుర్తించాయి.

### ఎంత పరిమాణంలో తింటున్నారు..?

స్క్రీన్‌తో పాటు ఎలాంటి ఆహారం తింటున్నారు, ఎంత పరిమాణంలో అందిస్తున్నారు అనేదీ ముఖ్యమే. ఉదాహరణకు పిల్లలు అరగంట పాటు కార్టూన్ చూస్తూ పక్కనే పెట్టిన బిస్కెట్లు లేదా చిప్స్‌ను తింటూ ఉంటే, తినడం ఎప్పుడు ప్రారంభమై ఎప్పుడు ముగిసిందో వారికి స్పష్టంగా తెలియదు. ప్యాకెట్ నుంచి నేరుగా తినడం వల్ల పరిమాణంపై నియంత్రణ కూడా తగ్గుతుంది. అలాగే టీవీ ముందు కూర్చున్న ప్రతిసారీ చిప్స్, బిస్కెట్లు, తీపి పానీయాలు లేదా స్వీట్లు ఇస్తూ ఉంటే స్క్రీన్ చూడడం, చిరుతిండి తినడం రెండూ ఒకదానితో ఒకటి అనుసంధానమయ్యే అలవాటుగా మారుతాయి. దీంతో ఆకలి లేకపోయినా స్క్రీన్ కనిపించగానే తినాలనే కోరిక కలిగే అవకాశం ఉంటుంది.

### రెండింటినీ వేరు చేయాల్సిందే..

అందుకే పిల్లల ఆహారపు అలవాట్లలో స్క్రీన్‌ను పూర్తిగా నిషేధించడం కంటే భోజనం, స్క్రీన్ వినియోగాన్ని సాధ్యమైనంత వరకు వేరు చేయడం మంచిది. భోజనం, చిరుతిండిని భోజన ప్రదేశంలోనే ఇవ్వడం, అవసరమైన పరిమాణంలో మాత్రమే వడ్డించడం, ప్యాకెట్‌ను పిల్లల ముందు ఉంచకుండా ఉండడం ఉపయోగకరంగా ఉంటుంది. నీటిని ప్రధాన పానీయంగా ఇవ్వడంతోపాటు పండ్లు, పెరుగు, తగిన పరిమాణంలో గింజలు వంటి ఆరోగ్యకరమైన చిరుతిండ్లను ఎంచుకోవచ్చు. స్క్రీన్ చూస్తే ఆహారాన్ని బహుమతిగా ఇచ్చే అలవాటును కూడా తగ్గించాలి. పిల్లల బరువుపై ప్రభావాన్ని అర్థం చేసుకోవాలంటే స్క్రీన్ ఒక్కటే కాకుండా భోజన సమయాలు, నిద్ర, శారీరక చురుకుదనం, ఇంట్లో అందుబాటులో ఉన్న ఆహారం వంటి మొత్తం జీవనశైలిని పరిగణనలోకి తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.